క్లుప్తంగా

కరాటే నేర్చుకునేలా ప్రోత్సహించాలి

నల్లగొండ టూటౌన్: విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్నతనం నుంచి కరాటే నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ నాంపల్లి కనకారావు అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని సాందీప్ హైస్కూల్లో ఆదివారం కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ద్వారా తమను తాము రక్షించుకోవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థుకు కలర్ బెల్ట్‌లు, సర్టిఫికెట్లు అందజేశారు. సాందీప్ హైస్కూల్ చైర్మన్ గానూతుల సత్యనారాయణరెడ్డి కలర్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

ప్రభుత్వ విప్‌కు వినతి



ప్రభుత్వ విప్ ఐలయ్యకు వినతి పత్రం అందజేస్తున్న అసోసియేషన్ నాయకులు

నల్లగొండ: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు నల్లగొండలో ఆదివారం అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. రీసోర్స్ పర్సన్లకు పేస్కేల్, ఉద్యోగ భద్రత, ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజీ, చనిపోయిన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా వంటి సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు తిరందాసు సంతోష్‌కుమార్, సర్నాల వెంకన్న యాదవ్, వంగూరి నారాయణ యాదవ్, అవుదొడ్డి గంగరాజు, కొంపల్లి రమేష్, అంబర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

శంకర ఆశ్రమం సందర్శన

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని హిందూపూర్ హనుమాన్ ఆలయం వద్ద శంకర ఆశ్రమాన్ని ఆదివారం మాదిగ సంఘాల జేఏసీ, మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. ఆశ్రమంలో గురూజీ శంకరానందగిరి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం, మాదిగ సంఘాల జేఏసీ అసోసియేట్ అధ్యక్షుడు పెరిక ఉమామహేశ్వర్, జిల్లా అధ్యక్షుడు కత్తుల జగన్ కుమార్, ఉపాధ్యక్షులు పెరిక అంజయ్య, కొప్పోలు అశోక్, చింత శివరామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు విరిగి ప్రసాద్, ఉపాధ్యక్షులు పెరిక హరిప్రసాద్, చిట్టి, కాశీరాం పాల్గొన్నారు.

సీపీఐ బలోపేతానికి కృషి చేయాలి

మర్రిగూడ : సీపీఐ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సరంపేటలో నిర్వహించిన సీపీఐ గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బుర్ర శేఖర్, జక్కలి యాదగిరి, జంగిలి జంగయ్య, దాసరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే

కనగల్: మండలంలోని తేలకంటిగూడెంలో గల కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను గౌడ కులస్తులు సన్మానించారు. కార్యక్రమంలో అయితగోని యాదయ్య గౌడ్, ఎర్రబెల్లి నర్సిరెడ్డి, దోటి శ్రీనివాస్, వంగాల సహదేవరెడ్డి, మారగోని గణేశ్, బైరగోని వెంకన్న, చింతల బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

చిట్యాల: ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ నర్రా గోపాల్‌రెడ్డి అన్నారు. వట్టిమర్తి గ్రామ ఉద్యోగుల సంఘం ఏడో వార్షికోత్సవం ఆదివారం నల్లగొండ సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వట్టిమర్తి ఉద్యోగులు ఐక్యతతో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన ఆ గ్రామానికి చెందిన తొలితరం కవి రావిరాల బుచ్చయ్య రచించిన విముక్తి, చైతన్య పతాక పుస్తకాలను పరిచయం చేశారు. అనంతరం ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన నర్రా నర్సింహ్మారెడ్డితో కలిసి నూతన ఉద్యోస్తులను సన్మానించారు. నర్రా లవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బూరుగు రమేష్, గౌరవ సలహాదారుడు ఎదుళ్ళ అంజిరెడ్డి, వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు నర్రా శేఖర్ రెడ్డి, డాక్టర్ సాగర్ల సత్తయ్య, ఉపాధ్యక్షుడు మేడి రమేష్, మునుగోటి స్వామి, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రవీణ్‌రెడ్డి, వీరస్వామి, అరుణ, మమత, శ్రీజ, నాగరాజు పాల్గొన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు



కంచనపల్లిలో నిరుపయోగంగా ఉన్న క్రీడా ప్రాంగణం



నర్సింగ్‌బట్ల క్రీడా ప్రాంగణం దుస్థితి

- వెలవెలబోతున్న ఆట స్థలాలు
- ఆడేందుకు ఆసక్తి చూపని యువత
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

రామగిరి(నల్లగొండ): యువతలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసి వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని కేంద్ర ప్రభుత్వం గ్రామాలు, పట్టణాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. అందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి నిధులు మంజూరు చేసింది. దీంతో జిల్లాలోని పలు గ్రామాలు, ఆవాసాలు, పట్టణాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వ లక్ష్యం అనుకున్న స్థాయిలో నెరవేరడం లేదు. కోట్ల రూపాయల నిధులు వెచ్చించి నిర్మించిన క్రీడా ప్రాంగణాలు ప్రయోజనం లేకుండా పోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఒక్కో క్రీడా ప్రాంగణానికి రూ.2లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేయగా, ప్రస్తుతం అవి వృథాగా దర్శనమిస్తున్నాయి.

పలు గ్రామాల్లో స్థల సమస్య

నల్లగొండ మండలంలో 30 గ్రామ పంచాయతీలతోపాటు వాటి ఆవాస గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు గత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే గ్రామాల్లో పలుచోట్ల ప్రభుత్వ స్థలాలు లభించలేదు. స్థలాల సమస్య కారణంగా 30 చోట్ల మాత్రమే క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు.

మట్టి పోసి నిధులు డ్రా..

నల్లగొండ మండలంలో లక్షల రూపాయల నిధులతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేయగా ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉండడంతో నిధులు వృథా అయ్యాయి. గతంలో ఉన్న క్రీడా మైదానాల్లో మట్టి పోసి నిధులు డ్రా చేశారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రామాల శివారున క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఉపయోగం లేనిచోట మట్టి పోసి వాలీబాల్ ఆడేందుకు అవసరమైన స్తంభాలను మాత్రమే ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రన్నింగ్ ట్రాక్, వాలీబాల్ కోర్టు, యువత కసరత్తులు చేసేందుకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయాలి. కానీ స్థలాభావం వల్ల క్రీడా ప్రాంగణాలను అసంపూర్తిగా నిర్మించారు. ఉన్నతాధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాల్లో అన్ని రకాల వసతులు కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని క్రీడాకారులు, యువత కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి



ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల్లో సౌకర్యాలు కల్పించాలి. గ్రామీణ యువత క్రీడల్లో రాణించడానికి క్రీడా ప్రాంగణాలు వేదిక. అన్ని రకాల క్రీడలు ఆడే విధంగా వసతులు ఏర్పాటు చేయాలి. క్రీడలు నేర్పించేందుకు క్రీడా ప్రాంగణాల్లో కోచ్‌లను నియమించాలి.
–బి.శ్రవణ్‌కుమార్, నర్సింగ్‌బట్ల

మునుగోడు అభివృద్ధే ప్రధాన లక్ష్యం



మునుగోడు : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దివ్యాంగులు



రక్తదానం చేసినవారికి ప్రశంసా పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు: గత పాలకుల నిర్లక్ష్యంతో మునుగోడు అభివృద్ధికి నోచుకోలేదని, తాను పదవిలో కొనసాగినంత కాలం మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం తన 58వ జన్మదినం సందర్భంగా మునుగోడు పట్టణంలోని శివరామక్షేత్రాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అంతకు ముందు క్యాంపు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు ఆయనను కలిసి శాలువాలు కప్పి, మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 150 మంది రక్తదానం..

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా క్యాంపు కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నల్లగొండ ఉప్పల వెంకటయ్య మెమోరియల్ బ్లడ్ సెంటర్ రక్తదానం సేకరించగా దాదాపు 150 మందికిపైగా యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా కలిసి అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బొంద్రు శోభారాణి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, మాజీ జెడ్పీటీసీలు పాశం సురేందర్‌రెడ్డి, వీరమళ్ల భానుమతి, నారబోయిన రవి, వెన్‌రెడ్డి రాజు, పబ్బు రాజుగౌడ్, పున్న కైలాస్‌నేత, చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, పాల్వాయి జితేందర్‌రెడ్డి, రాముయాదవ్, జిల్లా, మండల నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం

మర్రిగూడ: మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఆయన జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు అందించారు. పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బేత వెంకటేష్‌యాదవ్, మండల అధ్యక్షుడు కొడాల అల్వాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మేతరి యాదయ్య, మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే వీరేశం జన్మదిన వేడుకలు



నకిరేకల్ : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం కూతురు వినూత్న, మార్కెట్, మున్సిపల్ చైర్‌పర్సన్లు



కట్టంగూర్ : కేక్ కట్ చేస్తున్న నాయకులు

నకిరేకల్ : ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే వీరేశం కూతురు వినూత్న, మార్కెట్, మున్సిపల్ చైర్‌పర్సన్లు గుత్తా మంజులమాధవరెడ్డి, చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, పూజర్ల శంభయ్య కేక్ కట్ చేశారు. ముందుగా భారీ ప్రదర్శన నిర్వహించి మెయిన్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు. అన్నదానం చేశారు. వేడుకల్లో మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, లింగాల వెంకన్న, కంపసాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, నాయకులు బొజ్జ సుందర్, గాదగోని కొండయ్య, నకిరేకంటి నరేందర్, కొండ వెంకన్నగౌడ్, కందాల భిక్షంరెడ్డి, రాచకొండ సునీల్, మట్టిపల్లి వీరు, యాసారపు లక్ష్మీ వెంకన్న, గర్శకోటి సైదులు, పన్నాల పావని శ్రీనివాస్‌రెడ్డి, వలిశెట్టి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ఎమ్మెల్యే వీరేశం జన్మదినం సందర్భంగా నకిరేకల్‌లో తలసేమియా బాధితుల కోసం ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కంపసాటి శ్రీనివాస గంజి సాయిరాం, అల్లి అంజన్‌యాదవ్, మాద వంశి, ఏకుల గణేశ్, శ్రవణ్ చింటు, పరమేష్, ఉమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



వీరేశంను సత్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

సీఎంను కలిసిన ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా వీరేశంకు సీఎం పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకర బోయిన నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యతో కలిసి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గద్దపాటి దానయ్య, మిట్టపల్లి శివశంకర్, వల్లపు శ్రీనివాస రెడ్డి, గట్టిగొర్ల సత్తయ్య, జానకిరాంరెడ్డి, గోదల వెంకట్‌రెడ్డి, సాయికుమర్, యూనిస్, లక్ష్మి పాల్గొన్నారు.

ఫసల్ బీమాను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ టూటౌన్: ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి రైతుకు రూ.6000 అందుతున్నాయన్నారు. వ్యవసాయ రంగాన్ని, రైతులను ఆదుకునేందుకు ప్రధాని మోదీ అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఆర్డీఓ

నార్కట్‌పల్లి : బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం రిజర్వాయర్‌లో భాగంగా భూముల కోల్పోయిన నెమ్మాని గ్రామంలోని నిర్వాసిత రైతులకు ఆదివారం ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌డీఎస్ యూనిట్ 2 వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, కేవీ తరుణ్, స్పెషల్ ఆర్ఐ రాజు, ఆంజనేయులు, రాజశేఖర్‌రెడ్డి, ఏఈఈ రాఘువేంద్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



తిప్పర్తి : ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి

తిప్పర్తి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో కళాజాతా ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం ఇతర సౌకర్యాలను పొందాలన్నారు. విద్యార్థుల నమోదు కోసం స్వచ్ఛందంగా ప్రచార రథం ద్వారా అవగాహన కల్పిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులను అభినందించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి, మార్కెట్ చైర్మన్ జూకురి రమేష్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసచారి, కార్యదర్శి నలపరాజు వెంకన్న, కొమ్మరాజు సైదులు, ఖైరొద్దీన్, రమణ ఇఫ్తేకార్, రబ్బాని, ముత్తినేని శ్యాంసుందర్, జాకటి మోష, నలపరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బడిబాట ప్రచార జీపు జాతా ప్రారంభం

కనగల్: మండలంలోని దోరేపల్లి, పగిడిమర్రి తదితర గ్రామాల్లో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం బడిబాట ప్రచార జీపు జాతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పగిళ్ల సైదులు, ఆడిట్ కమిటీ సభ్యుడు కోదాటి మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు యూనిఫాం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎండీ సయాదొద్దీన్ హైమ్మద్, సీహెచ్ రవీందర్, గంగాధరచారి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడా పోటీలు

నకిరేకల్: ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం సందర్భంగా నకిరేకల్ మినీ స్టేడియంలో వేముల టోర్నమెంట్ పేరుతో వారం రోజులపాటు నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి వేముల క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు ముగిశాయి. ఈ పోటీల్లో విజేతలైన జట్లకు ఎమ్మెల్యే వీరేశం జన్మదినం సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి రూ.50 వేలు, ద్వితీయ రూ.30 వేలు, తృతీయ రూ.20 వేల చొప్పున నగదు, షీల్డ్‌లను అందజేశారు. కబడ్డీలో ప్రథమ స్థానంలో 12వ పోలీస్ బెటాలియన్ నల్లగొండ జట్టు, ద్వితీయ స్థానంలో ఆలగడప, తృతీయ స్థానంలో కేతేపల్లి జట్లు బహుమతులు అందుకున్నాయి. వాలీబాల్‌లో ప్రథమ స్థానంలో చిట్యాల, ద్వితీయ స్థానంలో 12వ పోలీస్ బెటాలియన్ నల్లగొండ, తృతీయ స్థానంలో కట్టంగూరు మండలం ముత్యాలమ్మగూడెం, క్రికెట్‌లో ప్రథమ స్థానంలో పోలీస్ టీం నార్కట్‌పల్లి, ద్వితీయ స్థానంలో 12వ పోలీస్ బెటాలియన్ నల్లగొండ, తృతీయ స్థానంలో తాటికల్ జట్లు నిలిచాయి. విజేతలకు ఎమ్మెల్యే వీరేశం కూతురు వినూత్న, మార్కెట్, మున్సిపల్ చైర్‌పర్సన్లు గుత్తా మంజుల, చౌగోని రజితా, పూజర్ల శంభయ్యలు నగదుతో పాటు షీల్డ్‌లు అందజేశారు. వీరేశం తనయుడు వేముల విపుల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, లింగాల వెంకన్న, కంపాసాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి



మాట్లాడుతున్న కలకొండ కాంతయ్య

మునుగోడు: మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మునుగోడులోని సీపీఐ కార్యాలయంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలీలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధిహామీ పథకం తీసుకొస్తే దానిని బీజేపీ ప్రభుత్వం ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఉ మహాసభలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి బొల్గూరి నర్సింహ, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, ఎండీ జానిమియా, ఊషయ్య, రమేష్, వెంకన్న, గోసుకొండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలైన తర్వాత ఆదివారం తొలిసారి జిల్లా కేంద్రానికి వచ్చిన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రి జానారెడ్డిని సన్మానిస్తున్న మాదిగ జేఏసీ నాయకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కట్టంగూర్ : సమ్మేళనంలో పాల్గొన్న సాందీపని స్కూల్ పూర్వ విద్యార్థులు



కట్టంగూర్ : ఈదులూరు ఉన్నత పాఠశాలలో..

కట్టంగూర్ : మండల కేంద్రంలోని సాందీపని ఉన్నత పాఠశాలలో 1999–2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం కట్టంగూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, మెమొంటో అందజేసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డిపల్లి సాగర్, రాములు, పటేల్ నర్సిరెడ్డి, పిన్నపురెడ్డి అంజిరెడ్డి, మద్దెల పద్మ, చింతల శ్రీనివాసరెడ్డి, జిల్లా కళావతి, రెడ్డిపల్లి లక్ష్మి, పూర్వ విద్యార్థులు తుమ్మల లింగారెడ్డి, పోరండ్ల వీరస్వామి, చిక్కుళ్ల గిరిప్రసాద్, యర్కల శ్రావణ్‌కుమార్, ఐతగోని సైదులు, జి శంకర్‌రెడ్డి, వై అమరేందర్‌రెడ్డి, బి.సైదులు. గాదగోని రవి, పటేల్ మధుసూదన్‌రెడ్డి, పి.నాగమణి, టి.కవిత, అశ్విని, జె.మాధవి, కె.సునిత, డి.సుధ తదితరులు ఉన్నారు.

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986–87 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు శాలువా కప్పి, మెమొంటో అందజేసి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడు మేరెడ్డి రఘునందర్‌రెడ్డి, షేక్ మదార్, మారెబోయిన వెంకటనారాయణ, మేకల సత్యం, బూరుగు లీలపాటి సరిత తదితరులు ఉన్నారు.



శాలిగౌరారం : ఆకారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ..

శాలిగౌరారం: మండలంలోని ఆకారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1999–2000 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాడు విద్యాబోధన చేసిన పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, జానకిరెడ్డి, కనకాచారి, రవీందర్, వెంకటాచారి, ఫౌజియా, శోభ, కోటయ్యలను పూర్వ విద్యార్థులు పూలమాలలు, శాలువాలు, మెమొంటోలతో సన్మానించారు.

రేపటి నుంచి రెవెన్యూ సదస్సులు

కనగల్: మండలవ్యాప్తంగా ఈ నెల 3వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కనగల్ తహసీల్దార్ పద్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న శాబ్దుల్లాపురం, బొమ్మేపల్లి , 4న పగిడిమర్రి, ఇరుగంటిపల్లిలో జరుగుతాయని తెలిపారు. 5న దర్వేశిపురం, నర్సింహాపురం, 10న బుడుమర్లపల్లి, తుర్కపల్లి, 11న యడవల్లి, చెట్ల చెన్నారం, 12న రేగట్టె, శేరి లింగోటం, మైలారం, 13న పర్వతగిరి, ఎం గౌరారం, 17న పానుగోడు, హైదలాపూరం, 18న దోరెపల్లి, మంగేనపల్లి, జంగామాయగూడెం, 19న చిన మాదారం, 20న కనగల్ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కేతేపల్లి: మండలంలో ఈ నెల 3వ తేదీ నుంచి 10 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని మండల ఇన్‌చార్జ్ తహసీల్దారు ఎండీ.సత్తార్ ఆదివారం తెలిపారు. 3న కొప్పోలు, ఇప్పలగూడెం , 4న ఉప్పలపహాడ్, కాసనగోడు, 5న బండపాలెం , బొప్పారం, 6న భీమారం, గుడివాడ, 9న తుంగతుర్తి, కొర్లపహాడ్, 10న చెర్కుపల్లి, ఇనుపాముల, 11న కేతేపల్లిలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

చిట్యాల: మండల వ్యాప్తంగా ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు చిట్యాల తహసీల్దార్ జి. కృష్ణనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తేదీన పెద్దకాపర్తి, వట్టిమర్తి, 4న ఏపూరు, వనిపాకల, 5న పేరేపల్లి, ఉరుమడ్ల, 6న చిన్నకాపర్తి, తాళ్ళవెల్లెంల, 9న గుండ్రాంపల్లి, ఎలికట్టె, 10న సుంకెనపల్లి, నేరడ, 11న పిట్టంపల్లి, శివనేనిగూడెం, 12వ తేదీన వెలిమినేడు, చిట్యాల మున్సిపాలిటీలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

శాలిగౌరారం ప్రాజెక్టుకు జలకళ

శాలిగౌరారం: జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టుల్లో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. మూసీనది ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుండడంతో నీటి మట్టం ఆదివారం 18 అడుగులకు చేరుకుంది. వేసవిలోనే ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువకు చేరుకోవడం గమనార్హం. ఈ ప్రాజెక్టు 1200 ఎకరాల విస్తీర్ణంలో 21 అడుగుల నీటి నిల్వ సామర్థ్యంతో 5వేల ఎకరాల ఆయకట్టు కలిగి ఉంది. ప్రాజెక్టు పరిధిలో శాలిగౌరారం, తిరుమలరాయునిగూడెం, రామగిరి, శాలిలింగోటం, అంబారిపేట, గురుజాల, అడ్లూరు, ఊట్కూరు, బండమీదిగూడెం గ్రామాల్లోని 5 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. ఈ సంవత్సరం వానాకాలం, యాసంగి పంటలకు ఆయకట్టుకు సాగునీరందే అవకాశం ఉండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.